డ్రెయినేజి పనుల ప్రారంభం

ప్రజాశక్తి-హుకుంపేట: మండలంలోని పాతకోట పంచాయతీ సూదిమెట్ట గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజి పనులకు స్థానిక జడ్పీటీసీ రేగం మత్స్యలింగం బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గతకొద్ది సంవత్సరాలుగా డ్రైనేజీ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయమై జిల్లా పరిషత్ చైర్మన్‌తో మాట్లాడామన్నారు. జిల్లా పరిషత్ నిధులు రూ.15,00000లక్షలు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు.గతం లో ఏ ప్రభుత్వం అభివృద్ధికీ నిదులు కేటాయించిన దాలాలు లేన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాటి లక్ష్మి, ఉప సర్పంచ్ కొట్టగొల్లి కొండబాబు, వార్డ్ మెంబర్లు జన్ని బొంజుబాబు, వెంగల బొంజుబాబు, పాటి చిన్నయ్య, సోనాభ చిన్నోడు, సెక్రటరీ ప్రదీప్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న జడ్పీటీసీ

కష్టాన్ని మిగిల్చిన ఖరీఫ్

-జిల్లాలో తగ్గిన సాగు విస్తీర్ణం
-50 శాతం దాటని సాగు
-సాగునీటి కొరతతో అరకొరగా పనులు

ఎండుతున్న వరి నారు

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి జిల్లాలో రంప చోడవరం, పాడేరు డివిజన్లలో ఒకవైపు వరద ముంపు, మరొకవైపు సాగునీటి కొరత వంటి కారణాలతో ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. ఖరీఫ్ సాగుకు అదును దాటిపోతున్నా నేటికీ సాగు విస్తీర్ణం 50 శాతానికి మించలేదు. పలు మండలాల్లో సాగునీటి కొరతతో గిరిజన రైతులు ఈ ఏడాది అరకొరగానే సాగు పనులు నిర్వహించారు. ప్రస్తుత ఖరీఫ్ పంటల సాగు పరిస్థితిని బట్టి చూస్తే ఈ ఏడాది గిరిజన రైతులకు ఖరీఫ్ కష్టనష్టాలను మిగిల్చిందనే చెప్పాలి. దుక్కు పనులు నిర్వహించినా సాగునీరు అందక ఈ ఏడాది పలుచోట్ల నాట్లు వేసుకోలేని రైతులకు నిరాశే మిగిలింది.

ఏజెన్సీలో వర్షాధారంతో వరి సాగు చేసే గిరిజన రైతులకు సాగునీరు అందక సకాలంలో ఖరీఫ్ పనులు చేసుకోలేకపోతున్నారు. ఏడాదికి ఒకసారి ఖరీఫ్ లోనే సేద్యం చేసే రైతులు ప్రతి ఏడాది వరి సాగు పనుల నిర్వర్తించుకోవడానికి ఎన్నో ప్రయాసలు పడుతుంటారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు చేపట్టిన పంటల సాగు విస్తీర్ణం ఆగస్టు 21 నాటికి జిల్లా వ్యవసాయ అధికారులు సేకరించిన సమాచారాన్ని బట్టి పంటల వారీగా సాగు విస్తీర్ణం ఈ విధంగా ఉంది.

జిల్లాలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 58,404 హెక్టార్లు కాగా 29,402 హెక్టార్లలో నాట్లు పూర్తయ్యాయి. జావర్ సాధారణ విస్తీర్ణం 150 హెక్టార్లు కాగా 37 హెక్టార్లు బాజ్ర సాధారణ విస్తీర్ణం 101 హెక్టార్లు కాగా 33 హెక్టార్లు, మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 4263 కాగా, 1338, రాగి 16,516 హెక్టార్లు కాగా 12 386, సామలు సాధారణ విస్తీర్ణం 36 38 హెక్టార్లు కాగా 1807, కొర్రలు సాధారణ విస్తీర్ణం 123 హెక్టార్లు కాగా 59, గ్రీన్ గ్రామ్ సాధారణ విస్తీర్ణం 207 హెక్టార్లు కాగా 3, బ్లాక్ గ్రామ్ సాధారణ విస్తీర్ణం 1012 హెక్టార్లు కాగా 13, రెడ్ గ్రామ్ సాధారణ విస్తీర్ణం 884 హెక్టార్లు కాగా149, చెరుకు సాధారణ విస్తీర్ణం 108 హెక్టార్లు కాగా 43 హెక్టార్లలో సాగు పనులు జరిగాయి. వేరుశనగ సాధారణ విస్తీర్ణం 1616 హెక్టార్లకు గాను నూరు శాతం సాగు పూర్తయింది.

జిల్లాలో పాడేరు, రంపచోడవరం డివిజన్ల వారీగా వరి సాగు పరిస్థితిని పరిశీలిస్తే పాడేరు డివిజన్ లోని 11 మండలాల్లో వరి సాగు విస్తీర్ణం పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. ఈ డివిజన్లోని పెదబయలు, డుంబ్రిగూడ, అరకు, అనంతగిరి, హుకుంపేట, జీకే వీధి, చింతపల్లి, జి.మాడుగుల మండలాల్లో 60 శాతానికి మించి వరి సాగు పూర్తయింది. మిగిలిన మూడు మండలాలైన పాడేరు, కొయ్యూరు, ముంచంగిపుట్టులో వరి సాగు విస్తీర్ణం 50 శాతం కూడా పూర్తి కాలేదు.

రంపచోడవరం డివిజన్లో వరి సాగు విస్తీర్ణం చాలా తక్కువగా ఉంది. ఖరీఫ్ ప్రారంభంలో ఈ డివిజన్లోని ఎగువ మండలాల్లో పోలవరం వరద ముంపు పరిస్థితులతో ఖరీఫ్ పనులు స్తంభించాయి దీంతో, ఖరీఫ్ వరి సాగు పనులు అంతంత మాత్రంగానే జరిగాయి. మిగిలిన ఖరీఫ్ పంటల పరిస్థితి కూడా సాగు విస్తీర్ణం ఎక్కడా 50 శాతానికి మించలేదు. ఒకవైపు పంటల దిగుబడి ఆశాజనకంగా లేకపోవడంతో కష్టనష్టాలతో పాటు మరోవైపు వ్యవసాయం కలిసిరాని పరిస్థితుల్లో గిరిజన రైతులు ఖరీఫ్ సాగుకు దూరమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

జిల్లాలో మండలాల వారీగా ఖరీఫ్ వరి సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)

పెదబయలు మండలం
సాధారణ 4570 యాక్చ్యువల్ 3700
డుంబిరిగూడ 3416 3008
అరకు 4182 3148
అనంతగిరి 2468 2083
హుకుంపేట 6445 4322
జీకే వీధి 3047 2130
చింతపల్లి 3953 2850
జి.మాడుగుల 3632 2724
పాడేరు 3699 1184
ముంచంగిపుట్టు 3972 1950
కొయ్యూరు 1627 320

రంపచోడవరం డివిజన్లో వరి సాగు విస్తీర్ణం వివరాలు(హెక్టార్లలో)

నెల్లిపాక 1298 36
. కూనవరం 1267.8 0
చింతూరు 4114. 42
వరరామచంద్రపురం 1699 0
మారేడుమిల్లి 413.2 53
దేవీపట్నం 1341 93
గంగవరం 1390 597
వై రామవరం 950.4 159
అడ్డతీగల 1383.4.. 93
రాజవొమ్మంగి 2287.2 876
రంపచోడవరం 1292.6. 81
జిల్లాలో వరి సాగు సాధారణ విస్తీర్ణం 58,404 హెక్టార్లకు గాను ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు 29,402 హెక్టార్లలో సాగు జరిగింది.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో
తల్లీ బిడ్డ మృతి
ఆలస్యంగా వెలుగులోకి..

ప్రజాశక్తి - సీలేరు

ఏజెన్సీలో మాతా శిశు మరణాలను అరికట్టేందుకు ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసుకోవాలని ప్రభుత్వం, వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది చెబుతూ వస్తున్నారు. ప్రసవం కోసం ఇంటి నుండి ముందస్తుగా తీసుకొచ్చి ఉంచేందుకు గర్భిణుల కోసం ప్రత్యేకంగా హాస్టల్ నిర్వహిస్తున్నారు. అయితే వైద్యశాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా లక్ష్యం నెరవేరని పరిస్థితి నెలకొంది. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా చేసిన ఇంజిక్షన్ల కారణంగా ప్రసవానికి ఆసుపత్రికి వచ్చిన గర్భిణి, ఆమె కుడుపులో బిడ్డ మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.

బిడ్డ మృతదేహాన్ని ఖననం చేస్తున్న దృశ్యం

మృతురాలి భర్త మెగాసింగ్ తెలిపిన వివరాలు ప్రకారం... జికె.వీధి మండలం, దారకొండ పంచాయితీ పరిధి ఏనుగుబయలు గ్రామానికి చెందిన జంగం విమలకుమరి అనే గర్భిణిని ఆగస్టు 28వ తేదీ సోమవారం చింతపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకొచ్చారు. అక్కడ వైద్య సిబ్బంది 29న మంగళవారం విమాలకుమరికి మూడు ఇంజిక్షన్లు ఇచ్చారు. ఆ వెంటనే విమలకుమారికి ఫిట్స్ వచ్చి, బిపి పెరిగిపోయి స్పృహ కోల్పోయింది. దీంతో భర్త మెగసింగ్ అక్కడున్న వైద్య సిబ్బందిని ఏమి ఇంజిక్షన్ ఇచ్చారని అడగ్గా, వైద్య సిబ్బంది సమాధానం చెప్పడానికి నిరాకరించారు. ఆ వెంటనే అక్కడ నుండి హుటహుటీన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి గర్భిణి పరిస్థితి సీరియస్‌గా వుందని చెప్పి వెంటనే విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. కెజిహెచ్ వైద్యులు వెంటనే ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ ప్రారంభించి ఆపరేషన్ చేస్తుండగా విమలకుమారి గుండె ఆగిపోయింది. కడుపులో బిడ్డ మరణించింది. గర్భిణిని ఆలస్యంగా తీసుకురావడంతో ఏమీ చేయలేకపోయామని కెజిహెచ్ వైద్యులు తెలిపారు. చింతపల్లి సిహెచ్‌సి వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి దాపురించిందని మృతురాలి భర్త మెగాసింగ్ వాపోయారు. ఈ సంఘటనపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని మెగాసింగ్ డిమాండ్ చేశారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో
పెరిగిన పిచ్చి మొక్కలు

ప్రజాశక్తి-పాడేరు టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ పేరుతో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తుండగా, దానికి భిన్నంగా జిల్లా కేంద్రం పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం అపరిశుభ్రతతో నిండిపోయాయి. పాడేరు రెవెన్యూ డివిజన్‌కి పెద్ద దిక్కయిన సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు తుప్పలు ఏపుగా పెరగడంతో పనులు నిమిత్తం కార్యాలయానికి వచ్చి పోయే వారి కోసం ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీ సైతం కనిపించకుండా ఉంది. దేశ ప్రధాని గొప్పగా చెప్పుకుంటున్న స్వచ్ఛభారత్ ఇక్కడ కనిపించడం లేదు. విచ్చలవిడిగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించ లేదు. కూర్చునేందుకు వీలు లేకుండా బెంచి చుట్టూ పిచ్చి మొక్కలు మొలచి ఉన్నా పట్టించుకోలేదు. పిచ్చి మొక్కలు పెరగడంతో ఆ వైపు వెళ్లడానికి జంకుతున్నారు. దట్టంగా మొలచిన పిచ్చిమొక్కల్లోకి మనిషి వెళ్లే సాహసం కూడా చేయలేని పరిస్థితి అక్కడ కనిపిస్తుంది. సబ్ కలెక్టర్ గా ఉన్న ఐఎఎస్ అధికారి కార్యాలయం ముందు సైతం తుప్పలు పెరిగి పోవడం వాటిని కనీసం పట్టించుకోక పోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇకనైనా సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారులు, సిబ్బంది వారానికి ఒక్కసారి స్వచ్ఛభారత్ నిర్వహించి కార్యాలయం లోపలితో పాటు కార్యాలయం చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


మెట్ల మార్గంలో తుప్పలు

కార్యాలయం చుట్టూ పెరిగిన మొక్కలు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్

అర్హులందరికీ పింఛన్లు

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని అర్హులైన ప్రతి పేదవారికీ పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సామాజిక పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంత ఉదయ భాస్కర్ మాట్లాడుతూ రంపచోడవరం మండలంలో 204 మందికి కొత్త పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. వచ్చే సంవత్సరం జనవరి ఒకటో తేదీ నుండి పింఛను డబ్బులు రూ.3000 ఇవ్వనున్నట్లు తెలిపారు. నాడు-నేడు పథకం ద్వారా ఏజెన్సీలోని వివిధ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించినటుల పేర్కొన్నారు. రంపచోడవరంలో సుమారు రూ.50 కోట్లతో అన్ని వైద్య సేవలు అందించే విధంగా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు జరుగుతున్నాయన్నారు. కొండపోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు సుమారు 19000 మందికి 47వేల ఎకరాలకు పట్టాలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం కొత్తగా మంజూరైన 204 మందికి వివిధ రకాలైన పింఛన్లు ఎమ్మెల్సీ చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి, జెడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండ కుమారి, సర్పంచ్‌లు మంగ బొజ్జయ్య, వడగల ప్రసాద్, కోసు రమేష్ బాబు, కొంచెం వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, నర్రి పాపారావు, కారుకోడి పోచమ్మ రూతు, జల్లేపల్లి రామన్న దొర, పండ రామకృష్ణ, హరికృష్ణ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రంపచోడవరం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎంపిహెచ్‌డబ్ల్యు (ఎఫ్) గ్రూపు నందు బోధించుటకు అతిథి అధ్యాపక నియామకానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వివి.దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ నర్సింగ్‌లో 50శాతం మార్కులు సాధించిన వారు అర్హులని, ఆసక్తిగల వారు కళాశాల కార్యాలయంలో, ఇతర వివరాలకు 98483 78412 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పాలన

ప్రజాశక్తి-మారేడుమిల్లి

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పాలన అందిస్తుందని ఆ పార్టీ నాయకులు డాక్టర్ పల్లాల రాజ్ కుమార్‌రెడ్డి అన్నారు. తుగ్లక్ పాలన పోవాలి, బాబు రావాలి అనే నినాదంతో 'బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ" కార్యక్రమం మండలంలోని బొడ్లంక గ్రామంలో టిడిపి నాయకులు పల్లాల లక్ష్మి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం టిడిపి నాయకులు చేపట్టారు. ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రం, హామీ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు న్యాయంగా సంక్షేమ పథకాలు అందుతాయని, మహిళా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ.15,000, తల్లికి వందనం కింద చదివే ప్రతి విద్యార్థికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా 3 లేదా 4 గ్యాస్ సిలిండర్లు, మహిళలందరికీ ఉచిత బస్ సౌకర్యం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చావడి కోట సర్పంచ్ సాదల ప్రేమ కుమార్ రెడ్డి, కత్తుల రత్నా రెడ్డి, సాదల శ్రీనువాసరెడ్డి, సందుల వెంకట రెడ్డి, పి. జయరామ్ వరప్రసాద్ రెడ్డి, పి.విజయ భాస్కర్ రెడ్డి, స్వాతి, ఉమశ్రీ, ఏ.చిన్నలమ్మ, పి.నీలమ్మ, పి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు ఇస్తున్న టిడిపి నాయకులు

నమస్కరిస్తూ నిరసన తెలుపుతున్న విద్యార్థులు

పాఠశాల భవనం నిర్మించరూ..
విద్యార్థుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-అనంతగిరి: పాఠశాల భవనం లేక కటిక నెలలో చదువులు కొనసాగిస్తున్నామని, భవనం ఏర్పాటు చేయండి ప్రభువో అంటూ విద్యార్థులు పాఠశాల షెడ్డు ముందు బుధవారం వినూత్న రీతిలో చేతులు జోడించి ప్రభుత్వానికి మొర పెట్టుకున్నారు.పాఠశాల భవనం లేక చిన్నపాటి రేకుల షెడ్డులో చదువులో కొనసాగిస్తున్నామని వర్షాకాలంలో పూర్తిగా కారిపోయి నేలంతా బురదమయంగా తయారవుతుందని, దీంతో తాము ఎలా చదువుకోవాలని విద్యార్థులను ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వేంగడ పంచాయతీ పరిధి డొంకపుటు గ్రామంలో ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఉంది. ఈ పాఠశాలకు పెన్నంతి, డాలింపుట్టు, మెట్టపాడు, డొంకపుటు గ్రామాలకు చెందిన విద్యార్థులు 76 మంది చిన్న పాటి రేకు షెడ్డులో చదువులు కొనసాగిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ పాఠశాల భవనం కల్పించిన పరిస్థితి నేటికీ లేదు. ఆ షెడ్డులో కనీసం 10. మంది విద్యార్థులు కూర్చొని చదువుకోవాలన్నా అవస్థలు తప్పవు. వర్షాకాలంలో పైకప్పు నుండి వర్షపు నీరు కారడంతో విద్యార్థులు అవస్థలు పడడుతున్నారు.ప్రభుత్వం నాడు నేడు పథకం కింద పాఠశాలను అంగర వైభవంగా తీర్చిదిద్దుతున్నామని గొప్పలు చెప్పడమే తప్ప విద్యార్థులకు కనీస పాఠశాల భవనాలు కల్పించిన దాఖలాలు లేవు. ఏజెన్సీ ప్రాంతంలో అనేక గ్రామాల్లో భవనాలు లేని స్కూళ్లు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా డొంకపుట్టు గ్రామంలో తక్షణమే పాఠశాల భవనం ఏర్పాటు చేసి విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పథకాల బుక్‌లెట్‌ను ఇస్తున్న ఎమ్మెల్యే ఫాల్గుణ

ఇంజరిలో గడప గడపకూ

ప్రజాశక్తి- పెదబయలు: మండలంలో మారుముల మావోయిస్టు ప్రభావిత ప్రాంతం ఇంజారి గ్రామ పంచాయతీ కేంద్రంలో మంగళవారం అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మావోయిస్తు ప్రభావితం ప్రాంతం అయినప్పటికీ ప్రతి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులుతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు.పథకాలుం అందకుంటే సంబంధిత అధికారులకు అర్జీ పెట్టుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఇంజారి సర్పంచ్ కొండబాబు, జడ్పీటీసీ కె బొంజుబాబు, మాజీ ఎంపీపీ సల్లంగి ఉమామహేష్, వైసిపి సీనియర్ నాయకులు సూరయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలే నిజమైన నివాళి

శ్యామల వెంకటరెడ్డి 27వ వర్ధంతి సభలో సిపిఎం నేతలు

ప్రజాశక్తి-చింతూరు

కీర్తిశేషులు కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి ప్రజల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదని, ఆ మహానాయకుడి ఆశయ సాధనకు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ అన్నారు. కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి 27వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం చింతూరులోని సిపిఎం కార్యాలయంలోనూ, ఏడుగురాళ్లపల్లి అమరజీవి స్థూపం వద్ద వెంకటరెడ్డి చిత్ర పటాలకు సీసం సురేష్, సిపిఎం సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏడుగురులపల్లిలో జరిగిన వెంకటరెడ్డి సంతాప సభలో సీసం సురేష్ మాట్లాడుతూ సిపిఎం, ఎర్రజెండా, అమరవీరుల త్యాగాలతోనే ఈ ప్రాంతంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి సౌకర్యాలు కల్పించబడ్డాయని తెలిపారు. నేటి పాలకులు ఈ ప్రాంతానికి ఏ అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. తనకు నక్సలైట్ల నుండి ప్రాణ హాని ఉందని తెలిసినా వెంకటరెడ్డి ఎక్కడా వెనకాడకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మల్లంపేట నుండి చింతూరు కేంద్రంలో నిరంతరం పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయి తప్ప తుపాకితోనూ, హత్యలతోనూ సాధ్యం కాదని, ప్రజల ఆలోచన దిశగా ఉండాలని ఆయన చైతన్యం చేశారని చెప్పారు. 13 ఏళ్ల పాటు హిట్ లిస్ట్‌లో ఉన్న వెంకటరెడ్డిని కాపు కాసి కత్తులతో దాడి చేసి హత్య చేశారని పేర్కొన్నారు. నరహంతక సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లలేమని సిగ్గుతో తలదించుకున్న నక్సలైట్లు నేడు ప్రజలకు దూరంగా అడవుల్లో ఉంటున్నారని తెలిపారు. అమరజీవులు బత్తుల భీష్మారావు, బండారు చంద్రరావు, పులి రామయ్య, అడివి ముకయ్య, సున్నం రాజయ్య, కుంజ బొజ్జి, వెంకటరెడ్డి వంటి అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

శ్యామల వెంకటరెడ్డి స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

నిర్వాసితులను ఇబ్బందులకు గురిచేయడం తగదు

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ

ప్రజాశక్తి-విఆర్.పురం

ఆర్ అండ్ ఆర్ ఇళ్ల పట్టాల పేరుతో మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన నిర్వాసితుల లబ్ధిదారులను మాటిమాటికి మండల కేంద్రానికి పిలుస్తూ ఇబ్బందులకు గురి చేయడం తగదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని రేఖపల్లి సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొల్లూరు, గొందూరు, తుమ్మలేరు, కొండెపూడి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే పడవలో ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు. కొల్లూరు నుంచి రేఖపల్లి కేంద్రానికి రావడానికి ఒక మనిషికి రూ.400 ఖర్చు అవుతుందని, దీనిని ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న వారిని ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. ఆ గ్రామాలకు వెళ్లి అక్కడ పట్టాలు ఇవ్వాలి తప్ప మండల కేంద్రానికి పిలుపించుకొని ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని హితవుపలికారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్వాసితుల ఇళ్ల పట్టాలను ఆయా గ్రామాల్లో విఆర్‌ఒ, వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ కాలం లక్ష్మీ, సర్పంచ్‌లు కారం బుచ్చమ్మ, పులి సంతోష్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు పంకు సత్తిబాబు, కుంజ నాగిరెడ్డి, వడ్లాది రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు పూనెం సత్యనారాయణ, చిత్రంలో ఎంపిపి కారం లక్ష్మి తదతిరులు

పలు చోట్ల భారీ వర్షం

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: మండలంలో గురువారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, గెడ్డలు పొంగి ప్రవహించాయి. స్థానిక పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం గెడ్డ ఉప్పొంగి ప్రవహించింది. వర్షం కారణంగా చాపరాయి జలపాతాన్ని తిలకించడానికి వచ్చిన పర్యాటకులు నిరాశతో వెనుదిరిగారు. వివిధ పనుల నిమిత్తం మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చిన గిరిజనులు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడ్డారు. గత మూడు రోజులు నుంచి వర్షాలు ఏకధాటిగా కురుస్తుండడంతో వ్యవసాయ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రంగు రాళ్ల తవ్వక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రంగురాళ్ల తవ్వకం ప్రాంతం పరిశీలన

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-జి.మాడుగుల: గుట్టు చప్పుడు కాకుండా రంగురాళ్ల తవ్వకాలు అనే కథనం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురణ అయిన సంగతి పాఠకులకు తెలిసిందే. ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన తహసీల్దార్ అప్పలస్వామి, ఎస్సై శ్రీనివాస్ బుధవారం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎవరైనా తవ్వకాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఐసిసి పురుషుల క్రికెట్ ప్రపంచ కప్

భాగస్వామిగా థమ్స్ అప్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : థమ్స్ అప్, కోకా-కోలా కంపెనీకి చెందిన ఐకానిక్ స్వదేశీ పానీయాల బ్రాండ్, "థమ్స్ అప్ ఉధా, ఇండియా ఇండియా మచా" ప్రచారం ద్వారా ఐసిసి పురుషుల క్రికెట్ ప్రపంచ కప్‌తో తదుపరి అధ్యాయాన్ని ఆవిష్కరించింది. కోక్ కోల డైరెక్టర్ అర్నాబ్ రాయ్, ఓగ్లీ ప్రతినిధి సుఖేష్ నాయక్ వెల్లడించారు. బుధవారం బీచ్ రోడ్డులోని నోవాటెల్‌లో కోక్ కోల డైరెక్టర్ అర్నాబ్ రాయ్ మాట్లాడుతూ, క్రికెట్ దిగ్గజాలు- రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, డైనమిక్ కెప్టెన్ రోహిత్ శర్మ చుట్టూ కేంద్రీకృతమై ఉన్న చిత్రం 'మేకింగ్ ఇండియా బిలీవ్ ఇన్ టీమ్ ఇండియా' ప్రచారం ముఖ్య ఉద్దేశ్యం అని, దీనికి 'వాయిస్ ఆఫ్ బిలీఫ్' గా బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్ జీవం పోశారని తెలిపారు.

అమెజాన్‌లో అలెక్సా, స్మార్ట్ హోం కాంబోస్‌పై రాయితీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అమెజాన్ స్మార్ట్ హోమ్‌డేస్‌లో భాగంగా కస్టమర్లు అమెజాన్ ఈకో స్మార్ట్ స్పీకర్లను అద్భుతమైన అలెక్సా అనుకూల స్మార్ట్ హోమ్ ఉత్పత్తులను అద్భుతమైన తగ్గింపులతో పొందవచ్చని అలెక్సా ఉత్పత్తుల ప్రాంతీయ ప్రతినిధి రాయ్ తెలిపారు. నగరంలోని ప్రముఖ హోటల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అలెక్సా టర్న్ ఆన్ ది గీజర్ ఆఫ్టర్ 10 మినిట్స్, స్మార్ట్ హోం సమయంలో, కస్టమర్లు విప్రో, ఫిలిప్స్, హ్యాలో, హోం, వేట్, టీపీ లింక్, రియల్ మీ, హావెల్స్, ఎంఐ వంటి అగ్ర బ్రాండ్‌లో స్మార్ట్ హోమ్ ఉత్పత్తులను షాపింగ్ చేయవచ్చన్నారు. ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 13వ తేదీ రాత్రి 11:59 గంటల వరకు ఈ ఆఫర్ కొనసాగుతుందని చెప్పారు.

విశాఖపట్నం-కిరండూల్ ప్యాసింజర్ రద్దు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వాల్తేరు డివిజన్‌లోని కొత్తవలస-కోరాపుట్ సెక్షన్ మీదుగా గోరాపూర్-అరకు-శివలింగపురం స్టేషన్ల మధ్య భద్రతా సంబంధిత ఆధునీకరణ పనుల కారణంగా 08551 విశాఖపట్నం-కిరండూల్ రైలును ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు, 08552 కిరండూల్-విశాఖపట్నం రైలును ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు రద్దుచేశారు. మార్పులను గమనించాలని రైల్వే అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా ఘాట్ రోడ్డు

బిక్కుబిక్కుమంటున్న ప్రయాణికులు

దెబ్బతిన్న రక్షణ గోడ

ప్రజాశక్తి -అనంతగిరి:ప్రముఖ పర్యాటక కేంద్రమైన అనంతగిరి ఘాట్ రోడ్డు ప్రమాదకరంగా నిలయంగా తయారైంది. రోడ్డుకు ఇరువైపులంతా రక్షణ గోడలు దెబ్బ తినడంతో నిత్యం రాకపోకలు సాగించే వాహన చోదకులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని వాహనాలు నడపవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.అల్లూరి సీతారామరాజు జిల్లా ముఖ ద్వారమైన ఏజెన్సీ అనంతగిరి మండలం చిలకలగెడ్డ మొదలుకొని శివలింగపురం,హెయిర్ పిన్ బెండ్ 1 మలుపులు, టైడా, .డమ్ముకు, అనంతగిరి. బీసుపురం, అరకు మండలం సుంకరమెట్ట, బలుగుడ బాలికల పాఠశాల 9వ అతి మలుపులతో కూడిన భారీ ఘాట్ రోడ్డు ఉంది. 1 ఎంబీ పిన్ నెంబర్ నుండి 8వ మలుపు వరకు రోడ్డు ఇరువైపులా రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. దీంతో రాకపోకలు నిర్వహించే పలువురు ప్రయాణికులు అర చేతిలో ప్రాణాలు పెట్టుకొని రాత్రి పగలు ప్రయాణం చేయవలసిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ ఘాట్ రోడ్డులో రోజుకు రెండు, మూడు ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఈ రోడ్‌లో నిత్యం రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుంది. చిలకలగెడ్డ మొదలుకొని. శివలింగపురం, టైడా, డమ్ముకు, అనంతగిరి మీదుగా ప్రధాన రహదారికి ఆనుకొని కేబుల్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పూర్తిగా ఈ మార్గం దెబ్బతింది. ఘాట్ రోడ్డంతా ఎక్కడపడితే అక్కడ రక్షణ కూడా దెబ్బతిన్నడమే కాకుండా ఘాట్ రోడ్డుపైకి రాళ్లు, మట్టి దిబ్బలు చేరడంతో రాకపోకలకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతునారు. ఇప్పటికైనా అధికారులు దెబ్బతిన్న రోడ్డు పరమ్మతు చేపట్టాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రధాన రహదారిపై జారిపడుతున్న కొండచరియలు

నకిలీ ఎస్టీ కుల ధ్రువపత్రం జారీపై ఫిర్యాదు

పిఓకు ఫిర్యాదు చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

ప్రజాశక్తి-అరకులోయ:మండలంలోని పెదల బుడు పంచాయితీ సచివాలయం-1 పరిధిలోని అరకులోయ టౌన్ షిప్ కొండవీధి లో నివాసముంటున్న గిరిజనేతరుడు కాపు బిసి(డి) కులానికి చెందిన పిట్టల రాంబాబుకు ఈ ఏడాది మే 29న అరకులోయ తహసిల్దార్ కార్యాలయం నుండి ఎస్టీ భగత కుల ధ్రువీకరణపత్రం జారీ చేయడంపై ఏపీ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మంగళవారం రాత్రి అరకు వచ్చిన పాడేరు ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తక్షణమే సమగ్ర విచారణజరిపి కఠినచర్యలు తీసుకోవాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ కు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్‌తో పాటు, మండల మండల నాయకులు కె మగ్గన్న, కే జగన్నాథం, కె సహదేవ్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధి మొర్దన్ రమేష్ లు ఆధారాలతో లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పి.బాలదేవ్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రాంతంలో వ్యాపారం నిమిత్తం నివాసం ఏర్పాటు చేసుకున్న గిరిజనేతరులు ఆదివాసి హక్కులను, చట్టాలను ధిక్కరించి అక్రమ నిర్మాణం చేపట్టడమే కాకుండా, దొడ్డిదారిన నకిలీ ఎస్టీ కులధ్రువీకరణ పత్రాలు పొందడం చట్టరీత్యా నేరమన్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పిట్టల రాంబాబుపై విచారణ జరపకుండా, ఎలా సర్టిఫికెట్ జారీ చేశారని ఆయన పేర్కొన్నారు. కాసులకు కక్కుర్తి పడి గిరిజనేతరులకు రెవిన్యూ అధికారులు నకిలీ కుల ధ్రువకరణ పత్రాలు గుట్టు చప్పుడు కాకుండా జారీ చేస్తున్నారని, ఈ విషయంపై సమగ్ర విచారణలు జరిపి గిరిజనేతరుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ధ్రువీకరణ పత్రం పొందిన పిట్టల రాంబాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, అరకులోయ రెవెన్యూ కార్యాలయం సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలదేవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి మొర్దొన్ రమేష్, సమర్ది రాజా, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

నిందితులతో పోలీసులు

40లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి-జి.మాడుగుల: 40 లీటర్ల సారా తో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు...బుధవారం ఉరుము జంక్షన్లోలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు నడిచి వస్తుండగా వారిని తనిఖీ చేశారు. వారి వద్ద నుండి 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కి పంపామన్నారు. సారా అమ్మినా రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి

ప్రజాశక్తి-పెదబయలు రూరల్: మండంలోని గోమంగి గ్రామానికి చెందిన కొమ్మ పృధ్వీరాజ్ తల్లి కొమ్మ కాసులమ్మ గత నాలుగు రోజులుగా క్రితం అనారోగ్యం పాలైంది. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించటంతో పాడేరు నుండి మెరుగైన వైద్యం కోసం విశాఖ కే.జీ.హెచ్‌కు తరలించారు. వైద్యులు తగిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం కారణంగా తన తల్లి మృతి చెందిందని కొమ్మ పృధ్వీరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.అధికార్లు స్పందించి ఆదివాసులకు మెరుగైన వైద్యం అందించే ప్రయత్నం చేయాలని కోరారు.

'స్నాతకోత్సవాన్ని వాయిదా వేయాలి'

విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చెల్లని రిజిస్ట్రార్ సంతకంతో జరుగుతున్న స్నాతకోత్సవాన్ని తక్షణమే వాయిదా వేయాలని ఆంధ్రా యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పూర్వ విద్యార్థుల సమాఖ్య డిమాండ్ చేసింది. బుధవారం నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలు అన్యాయాలపై పలువురు మేధావులు, బాధితులతో కలిసి ప్రత్యేకంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్, టిడిపి నగర పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా స్నాతకోత్సవం నిర్వహిస్తున్న ఏయు వీసీ ప్రసాద్‌రెడ్డిని వెంటనే రీ కాల్ చేసి ఆంధ్రా యూనివర్సిటీ పరిరక్షించాలని కోరారు. ఉన్నత న్యాయస్థానం అడ్మిషన్ నిలుపుదల చేసిన పరిశోధక విద్యార్థులకు పీహెచ్డీ డిగ్రీల ప్రదానం చేస్తున్న ఎయు యాజమాన్యంపై, అధికారులపై తక్షణమే కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. 1400 పిహెచ్‌డిల అమ్మకాల మీద సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, ఉద్యోగ విరమణ వయస్సు 65ఏళ్ళు దాటినా రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న ప్రొఫెసర్ వడ్డాది కృష్ణమోహన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ పేరిట వ్యక్తిగత ప్రతిష్ట, పలుకుబడిని పెంచుకోవడానికి ఎయు భూములు, భవనాలను ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేసిన వీసీ ప్రసాద్‌రెడ్డి మీద విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు ఆచార్య కోటి జాన్, సిపిఎం నాయకులు జ్యోతీశ్వరరావు, సిపిఐ నాయకులు పైడిరాజు ఆమ్ ఆద్మీ నాయకులు శీతల్, కాంగ్రెస్ నాయకులు గంప గోవింద్, విదశం ఐక్యవేదిక కన్వీనర్ బూసి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులను

బిచ్చగాళ్లను చేశారు

మాట్లాడుతున్న జనసేన నేత సాయికృష్ణ

ప్రజాశక్తి- విఆర్.పురం :పోలవరం ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను పాలకులు భిక్షగాళ్లను చేశారని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మొలకాల సాయికృష్ణ విమర్శించారు. విఆర్.పురంలో బుధవారం జరిగిన జనసేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు మొదలు పెట్టిన నాటి నుండి ఏ గ్రామాల్లో పూర్తి స్థాయిలో పరిహారం, పునరావాసం కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. మండలంలోని వడ్డిగూడెం, విఆర్.పురం, ధర్మతాళగూడెంకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసి ఏడాదైనా నేటికీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు. 18 ఏళ్ల యువతీ యువకుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. ఇళ్ల సర్వే తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారన్నారు. నిర్వాసితుల కడుపుగొట్టి ప్రభుత్వానికి సొమ్ము మిగల్చడానికి ఎవరు ప్రయత్నించినా పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను జనసేన అధినేత పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని, పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కనుగుల శ్రీనివాస్

కేన్సర్ బాధితునికి 'జైజవాన్' ఆర్థికసాయం

ప్రజాశక్తి -ఆనందపురం : గత కొన్నాళ్లుగా కేన్సర్‌తో బాధపడుతున్న ఆనందపురం గ్రామం 24 కాలనీకి చెందిన అవల బాలాజీ(4) అనే బాలునికి దాతల సాయంతో సమకూరిన రూ.66వేలు ఆర్థికసాయాన్ని జైజవాన్ ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. నగరంలోని మహాత్మాగాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుని తల్లిదండ్రులకు సాయాన్ని అందజేశారు.

కేన్సర్ బాధిత బాలుని తల్లిదండ్రులు దుర్గాప్రసాద్, భవానీ తమబిడ్డ వైద్యానికి ఆర్థికసాయం కోసం జైజవాన్ ఫౌండేషన్‌ను సంప్రదించగా, ఫౌండేషన్ వైస్‌ప్రెసిడెంట్ మడసల శ్రీను ఫోనుపే నెంబరు 9052782447కు సోషల్ మీడియాలో సాయం అర్థించగా, దాతలు స్పందించి రూ.66వేలు అందజేశారు. ఆ మొత్తాన్ని బుధవారం ఆసుపత్రికి వెళ్లి బాలుని తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, కోశాధికారి కుప్ప రామలక్ష్మి,సెక్రటరీ ముడసల కార్తిక్, జనరల్ సెక్రెటరీ ఇమంది శ్రీను, సభ్యులు అప్పారావు, శ్రీను, లోకేష్, ఆనంద్, రాజు, సాయి, వంశీ, శ్రీను, గణేష్ పాల్గొన్నారు

మహాశక్తి పథకాలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -ములగాడ : టిడిపి మినీ మేనిఫెస్టోలోని మహాశక్తి పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆదేశాల మేరకు. బుధవారం వార్డు అధ్యక్షుడు మాలినాయుడు ఆధ్వర్యంలో గుడివాడ అప్పన్న కాలనీ, అల్లూరి సీతారామరాజు కాలనీల్లో ఇంటింటా సందర్శించి, మహాశక్తిలోని ఆడబిడ్డ నిధి, తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు,ఉచిత ఆర్‌టిసి ప్రయాణం వంటి హామీలపై ప్రజలకు వివరించారు. తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు లాలం లావణ్య, ఉపాధ్యక్షురాలు అనూష, వార్డు మహిళా అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి రవణమ్మ, జోగిబాబు, చైతన్య ,శ్రీధర్, దుర్గారావు, కామరాజు, నర్సింగరావు, పిలక వాసు, దిలీప్, కోరిబిల్లి రాము, గంగాధర్, డొప్ప సన్యాసిరావు, సేనాపతి రాము, అప్పన్న, నాయుడు, శ్రీను, లక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

వియత్నాం హంగ్‌బంగ్ వర్సిటీతో గీతం ఎంఓయు

బోధన, పరిశోధనలలో సంయుక్త అధ్యయనాలు

ప్రజాశక్తి- మధురవాడ: వియత్నాంలో ప్రముఖ వర్సిటీల్లో ఒకటైన హంగ్‌బంగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, హంగ్‌బంగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అంతర్జాతీయ వ్యవహారాల ఉపాధ్యక్షుడు నయాన్ గాక్‌టాన్ సమక్షంలో బుధవారం అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. హంగ్‌బంగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం వైద్య కళాశాల డీన్ డాక్టర్ నయాన్ తన్వడక్, అంతర్జాతీయ విద్యావిభాగం డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ ఉతిపునాగ్, ప్రత్యేక అధికారి లీహోక్వాక్‌హేన్‌లతో కూడిన బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వైద్యవిభాగాలను, మూర్తి పరిశోధనశాలను సందర్శించింది.

ఈ సందర్భంగా గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనలకు గీతంలో అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. అంతర్జాతీయంగా పేరొందిన వర్సిటీలతో సంయుక్త భాగస్వామ్యాల ద్వారా నూతన బోధనాంశాలను తీసుకురావచ్చున్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు, జిమ్‌సర్ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ పాల్గొన్నారు. కాగా రెండు విశ్వవిద్యాలయాల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా విశ్వవిద్యాలయాలు బోధన, పరిశోధనలతో పాటు సంయుక్తంగా సదస్సులు, వర్క్‌షాప్‌లు, స్వల్పకాలిక కోర్సులు నిర్వహించనున్నాయని గీతం అంతర్జాతీయ విద్యావిభాగం డైరక్టర్ డాక్టర్ కెపి.కిషన్ వెల్లడించారు.

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రెండు వర్సిటీల ప్రతినిధులు

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

పాఠశాలల కరస్పాండెంట్లను సత్కరిస్తున్న జిప్సా పాలకవర్గం

ప్రజాశక్తి -గాజువాక: విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు .గొండు సీతారాం అన్నారు. గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం (జిప్సా) ఆధ్వర్యంలో పాత గాజువాకలో ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉపాధ్యాయులంతా సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది, నవ సమాజ నిర్మాణానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం మాట్లాడుతూ దేశభవిష్యత్ నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందన్న సర్వేపల్లి మాటలు ఉపాధ్యాయులకు ఆదర్శం కావాలన్నారు. వైసిపి గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి. జిప్సాకు సొంత భవనం నిర్మాణానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. గాజువాక ఎంఇఒ ఎం.సునీత మాట్లాడుతూ, విద్యార్థులను సొంతబిడ్డలుగా భావించి, ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం వివిధ కరస్పాండెంట్లను సన్మానించారు. జిప్సా అధ్యక్షుడు పి.భాస్కరరావు, కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాసరావు, శోభన్‌బాబు, జగ్గారావు, రాము, సత్య, వాసుదేవరావు, విజయ్, జగన్, కార్యవర్గ సభ్యులు, 100 పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు..

అధికారులు చేసిన సేవలే శాశ్వతం

ప్రజాశక్తి -గాజువాక : విధి నిర్వహణలో అధికారులు చేసిన సేవలే శాశ్వతంగా గుర్తుంటాయని గాజువాక ఆటోనగర్‌కు చెందిన వివిధ పరిశ్రమ యజమానులు అన్నారు. ఐలా, వసవా, పివా ఆధ్వర్యంలో గాజువాక ఐల కార్యాలయంలో ఇటీవల బదిలీ అయిన సూర్యనారాయణకు, అలాగే ఐలా జోనల్ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు తీసుకున్న జైచంద్రన్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐలా చైర్మన్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, ఐలా జోనల్ కమిషనర్‌గా సూర్యనారాయణ హయంలో పరిశ్రమలకు ఎంతగానో దోహదపడ్డారన్నారు. విశేష అనుభవం ఉన్న కొత్త చైర్మన్ జైచంద్రన్ ఆధ్వర్యంలో పరిశ్రమలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాసవ అధ్యక్షులు పాండురంగ ప్రసాదరావు మాట్లాడుతూ, పెంచిన పన్నులు, ఇతర సమస్యలపై సూర్యనారాయణ స్పందించిన తీరును అభినందించారు. ఐలా సెక్రెటరీ చీకటి సత్యనారాయణ మాట్లాడుతూ, ఆటోనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ఇటీవల జరిగిన డిఐసి సమావేశంలో కలెక్టర్ స్పందించారని, త్వరలో ఇది పూర్తికానుందన్నారు.ప్రభాకర్, సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

అధికారులను సత్కరిస్తున్న పరిశ్రమల యజమానులు

వేతన ఒప్పందం అమలుకు చొరవ చూపాలి

ప్రజాశక్తి- గాజువాక : వేతన ఒప్పందం అమలుకు ఇన్‌ఛార్జి సిజిఎం (వర్క్స్) ఎన్‌వి.స్వామి చొరవ చూపాలని ఇంటక్ నేతలు కోరారు. స్టీల్ ఇంటక్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి సిజిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. వేతన ఒప్పందం అమలుతోపాటు బిఎఫ్3 త్వరగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఫ్యాక్టరీని లాభాలబాటలో నడిపేందుకు కార్మికుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

సిజిఎం స్వామి స్పందిస్తూ, ఫ్యాక్టరీలో చిన్నసమస్యలున్నా, ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు కార్మికులంతా సహకరించాలని కోరారు.కార్యక్రమంలో బిఎంకె నాయక్, పివి.రమణమూర్తి, ఎస్‌ఎ. నాయుడు, నారాయణరావు, మింది. దేముడు, కొమ్ము ప్రసాద్, పైడి కొండలరావు, ప్రభాకరరెడ్డి, నర్సింగరావు, బాలాస్వామి, కోటేశ్వరరావు, దిండి మోహన్, నగేష్, సుబ్బారావు, శ్రీనివాసరావు, బి.మధు పాల్గొన్నారు.

8న న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హాయ్‌పూర్ కోర్టులో ఈ నెల 4న న్యాయవాదులపై పోలీసుల దాష్టీకాన్ని నిరసిస్తూ ఈనెల 8న విశాఖ న్యాయవాదులంతా కోర్టుల విధులను బహిష్కరిస్తున్నట్లు విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చింతపల్లి రాంబాబు తెలిపారు. బుధవారం సంఘం కార్యదర్శి పైలా శ్రీనివాసరావు ఒక ప్రకటన జారీ చేశారు. కోర్టులోనే న్యాయవాదులపై అక్కడి పోలీసులు లాఠీఛార్జి, దమనకాండకు పాల్పడ్డారని దీనికి సంఘీభావంగా ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఈనెల 8న విధులను బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు.

తానా అంతర్జాతీయ కవి సమ్మేళనానికి 'పిళ్లా'

ప్రజాశక్తి- సీతమ్మధార : కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్యవేదిక ఈనెల 9న ఆన్‌లైన్‌లో నిర్వహించే అంతర్జాతీయ కవి సమ్మేళనానికి విశాఖపట్నానికి చెందిన ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ గౌరవాధ్యక్షులు పిళ్లా వెంకటరమణమూర్తికి ప్రత్యేక ఆహ్వానితులుగా తానా ఆహ్వానించింది. తానా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో తనకు విశిష్టమైన స్థానాన్ని కల్పించడంపై తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్‌లకు వెంకటరమణమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

. పిళ్లా వెంకట రమణమూర్తి శతాధిక కవితలు రాయడమే గాకుండా, వాగ్దేవి సాహితీ వేదిక, ముస్లిం రచయితల సంఘం, 'సేవ', అక్షర తోరణం, సాహితీ రస ప్రవంతి, అక్షర సేద్యం, మానస భారతి సాహిత్య వేదిక, ఉస్మానియా తెలుగు రచయితల సంఘం, విశాఖ సాహితి, మొదలైన సాహితీ సంస్థలలో సభ్యునిగా ఉంటూ కేవలం వచన కవితలు మాత్రమే గాక విశిష్ట సంస్కృత, ఆంధ్ర కవుల రచనలపై ప్రసంగాలు చేస్తున్నారు.ప్రతిష్ఠాత్మక తానా వేదికపై తన కవితలు చదివే అవకాశం రావడంపై ఆయన ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అనురాధకు ఎయు డాక్టరేట్

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎయు డాక్టరేట్ పొందిన స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ లెక్చరర్ చల్లా అనురాధను బుధవారం కాలేజీలో ప్రిన్సిపల్, శాఖాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఎయు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో ప్రొఫెసర్ ఎం ఉమాదేవి, ప్రొఫెసర్ కృష్ణమోహన్ పర్యవేక్షణలో 'మత్యకారరంగంలో సుస్థిర అభివృద్ధి వ్యూహాలు' అంశంపై పరిశోధన చేసి సమర్పించిన థీసెస్‌కు అనురాధకు డాక్టరేట్ లభించింది. ఎయు విసి ఆచార్య ప్రసాదరెడ్డి నుంచి డాక్టరేట్‌ను అనురాధ స్వీకరించారు.

ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ, పాండురంగపురంలలో ఆదివారం రాత్రి ఇంటి శ్లాబ్ పైపెచ్చులు పడిన గాయపడిన దంపతులకు స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆర్థికసాయం అందించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, స్థానిక వార్డు అధ్యక్షుడు పొత్రకండ ధర్మారావు ద్వారా బాధితులు ఎండి అతీఫ్‌కు రూ.ఐదు వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు. వార్డు టిడిపి ఇన్‌ఛార్జి తురకపూడి బాలస్వామి, సుధాకర్, శ్రీనివాసరావు, సూరిబాబు, బేగం పాల్గొన్నారు.